క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కోహెడరూరల్(హుస్నాబాద్): బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని సముద్రాలలో నూతన గ్రామ పంచాయతీ, మహిళా సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు కొత్త హంగులతో కళకళలాడుతున్నాయని చెప్పారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి, సర్పంచ్ పిల్లి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వర్గల్(గజ్వేల్): ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వర్గల్ తహసీల్దార్ హరికిరణ్‌కుమార్ హెచ్చరించారు. వర్గల్‌లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలంటూ సోమవారం రెడ్డి సంఘం ప్రతినిధులు, స్థానికులతో కలిసి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ స్పందించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

బీఆర్‌ఎస్‌తోనే ప్రగతి



భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. సోమవారం చిన్నకోడూరులో భవన నిర్మాణ ర ంగ కార్మికుల భవన నిర్మాణానికి ఎంపీపీ మాణిక్యరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్ర భుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పల్లెలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'మహా సభలను విజయవంతం చేయండి'



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ నాయకులు

హుస్నాబాద్: విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్న డీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోతారం (ఎస్)లో ప్రాథమికోన్నత పాఠశాలలో వాల్ పోస్టర్ ఆవిష్కరిచారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ ఈనెల 15, 16,17 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, రఫీ, తిరుపతిరెడ్డి, సంపత్‌రెడ్డి, శకుంతల, సుదర్మ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందిస్తున్న నాయకులు

సిద్దిపేటజోన్: ఎరుకల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి, మంత్రి హరీశ్‌రావుకు రుణపడి ఉంటామని ఎరుకుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట రూరల్ మండల ఎరుకల సంఘం ప్రతినిధులు మంత్రిని కలిశారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మల్లన్నసాగర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు

తొగుట(దుబ్బాక): మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లోకి 27 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు ఉద్యమ నాయకుడిగా నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు అమలు చేసి నిరూపించారని కొనియాడారు. తెలంగాణలో మత్స్య సంపద ఏపీని తలదన్నేలా అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు గోవర్దన్‌రెడ్డి, ఎల్లం, నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కాపూర్ సర్పంచ్ చంద్రం, ఎంపీటీసీలు స్వామి, కో ఆప్షన్ సభ్యుడు కలీముద్దీన్, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్‌రెడ్డి, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ సాధిస్తాం

రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో గౌడ సంఘం భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

రాయపోలు(దుబ్బాక): రాయపోలు మండలంలోని ఎల్కల్, వడ్డేపల్లి గ్రామాల్లో సోమవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఎల్కల్, వడ్డేపల్లిలో పంచాయతీ, పాఠశాల భవనాలు ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఎమ్మెల్సీ యాదవరెడ్డి



మాత్‌పల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక(గజ్వేల్): సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. సోమవారం కుకునూరుపల్లి మండలంలోని మాత్‌పల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు, లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు ప్రతాలను సర్పంచ్ బచ్చలి మహిపాల్‌తో కలిసి పంపిణీ చేశారు. పేదలు అద్దె ఇళ్లలో నివాసం ఉండకుండా గృహలక్ష్మి పథకం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, ఉపసర్పంచ్ బట్టు లక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో లైబ్రరీ అండ్ యూత్, గౌడ సంఘం భవన నిర్మాణాలకు సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట



గజ్వేల్‌లో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో గజ్వేల్ నియోజకవర్గంలోని ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. సమాజంలో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న వారందరికీ అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్‌చైర్మన్ జకియొద్దీన్, బీఆర్‌ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా తదితరులు పాల్గొన్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సంగాపూర్‌లో మైనార్టీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి రూ. 65.8 కోట్లు మంజూరైనట్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. నిధుల మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, సహకరించిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి



విద్యార్థి నాయకులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

సిద్దిపేటజోన్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. పోలీసులు ముందస్తుగా వారిని అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. నాయకులు సంతోష్, రాజేష్, మధు, సాయి, విజయ్, వరుణ్ పాల్గొన్నారు.

ఆహ్లాదం.. ఆమడ దూరం





ధ్వంసమైన పరికరాలు

దుబ్బాకటౌన్: పట్టణంలోని రామసముద్రం కట్టపై ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ఆట వస్తువులు ధ్వంసమైన పట్టించుకునే వారు కరువయ్యారు. 4 ఏళ్ల క్రితం కట్టపై దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కృషితో ఓపెన్ జిమ్‌తో పాటు పిల్లలు ఆడుకునేందుకు గజిబోలను ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వందల సంఖ్యలో పిల్లలు, పెద్దలు ఇక్కడికి వచ్చి కాలక్షేపం చేసేవారు. ఈక్రమంలో అసాంఘిక శక్తులు ఓపెన్ జిమ్‌తో పాటు చిల్డ్రన్స్ ఆట పరికరాలను ధ్వంసం చేశారు. దీంతో ప్రజలకు జిమ్, పిల్లలకు గజిబోలుఅందుబాటులో లేకుండా పోయాయి. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

కాళేశ్వరంతో సస్యశ్యామలం

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని విఠలాపూర్‌లో సోమవారం అనంతమ్మ చెరువు, పెద్దమ్మ కుంటలో 40 వేల చేప పిల్లలను వదిలారు. ఈసందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. చేప పిల్లలతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. కాళేశ్వరంతో చెరువులు, కుంటలు నిండాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరితా సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ మధు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణలో నీలి విప్లవం



చేప పిల్లలను వదులుతున్న ఎంపీపీ లక్ష్మి తదితరులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ మాలోతు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ఊర చెరువులో సోమవారం దాదాపు 85,500 చేప పిల్లలను వదిలారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణలో నీలి విప్లవం తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజని, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, సింగిల్ విండో డైరెక్టర్ రాంచంద్రరెడ్డి, గొల్లకుంట గ్రామ సర్పంచ్ యాదగిరి, మాజీ జెడ్పీటీసీ భీలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రణీత

చేర్యాల(సిద్దిపేట): ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణీత అన్నారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని కోరారు.

కాన్షీరాంకు నివాళి



కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వర్ధంతిని సోమవారం బెజ్జంకిలో బీఎస్పీ నాయకులు నిర్వహించారు. ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా కాన్షీరాం కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సంజయ్, నాయకులు బాలయ్య,రాజ్యలక్ష్మి, ప్రభాకర్, సుమలత, మల్లయ్య, పర్శరాములు, తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ఎజెండా అని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని తిమ్మాయపల్లి, బెజ్జంకి క్రాస్, వీరాపూర్, తోటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో రూ. కోట్లతో అభివృద్ధి పనులు జరిగిట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఎన్నికల ముందు వచ్చే నాయకుల మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కోడ్.. సిబ్బంది అలర్ట్



గోడలపై పోస్టర్లను చింపివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

దుబ్బాకటౌన్: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పట్టణంలోని ప్రధాన రోడ్లు, చౌరాస్తాల్లో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, జెండాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పోలీస్ అధికారులు సైతం పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు.

ప్రగతి బాటలో పల్లెలు

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దిలాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్‌తో కలిసి సోమవారం హైమాస్ట్ లైట్లు, పౌర సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేశం, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లచ్చిరెడ్డి, శివకుమార్, అమృతరెడ్డి, కొమురయ్య, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆలయ నూతన కమిటీ**

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ శ్రీ గట్టుమల్లికార్జున స్వామి ఆలయా నూతన కమిటీని ఆలయ నిర్వాహకులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడిపే వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా అల్లం రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ దీప్లాను ఏగ్రీవంగా ఎన్నికయ్యారు.

◆ **గ్రామాల అభివృద్ధే లక్ష్యం**

మద్దూరు(హుస్నాబాద్): పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారం, దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామ పరిధిలోని శివాలి తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఊట్ల రవీందర్ రెడ్డి, కూకట్ల బాలరాజుయాదవ్, నాయకులు లకావత్ దేవేంద్రర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాల, గౌరాయపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ తలారి కీర్తన ప్రారంభించారు. ఈసందర్భంగా మర్రిముచ్చాలలో నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బోడుగాం పద్మ, గౌరాయపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **'గృహలక్ష్మి'లో అనర్హులు**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకం కింద ఎంపిక చేసిన వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన తండాల్లో ఇల్లు లేని గిరిజనులను ఎంపిక చేయకపోవడం సరికాదన్నారు.

◆ **పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ**

తొగుట(దుబ్బాక): భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని తొగుట సర్పంచ్ పాగాల కొండల్‌రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయ సమీపంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చెన్నయ్య, యాదయ్య, నర్సయ్య, బాల్‌నర్సయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

◆ **అభివృద్ధి పనులకు శ్రీకారం**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కడవేర్గులో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిధులు రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ సోమవారం ఎంపీటీసీ సభ్యుడు యాదగిరితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పార్వతి, నాయకులు పాల్గొన్నారు.

◆ **రేషన్ షాపు ప్రారంభం**

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రసులాబాద్‌లో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి రేషన్ షాపును సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **దుబ్బాక తహసీల్దార్‌గా వెంకట్‌రెడ్డి**

దుబ్బాక: దుబ్బాక నూతన తహసీల్దార్‌గా వెంకట్ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

◆ **పెన్షనర్ల హర్షం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్య చికిత్స సదుపాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

◆ **పరామర్శ**



మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన కుర్ర లక్ష్మి, లింగవ్వ కుటుంబాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు.

◆ **దేవక్కపల్లెలో కవ్వంపెల్లి పర్యటన**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని దేవక్కపల్లెలో సోమవారం కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఇన్‌చార్జి కవ్వంపెల్లి సత్యనారాయణ పర్యటించి గ్యారెంటీలను వివరించారు. అనంతరం పార్టీ పతాకాని ఆవిష్కరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **వీధి దీపాల ఏర్పాటుకు నిధులు**

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అల్వాలలో వీధి దీపాల ఏర్పాటుకు సుమారు రూ. 20 లక్షలు మంజూరైనట్లు మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్, సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య తెలిపారు.

◆ **సమాచారం ఇవ్వకపోవడం దారుణం**

గజ్వేల్: గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నిర్వహించిన అంబేద్కర్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానికంగా ఉన్న దళిత సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం దారుణమని ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు సాయిరాములు, గుండ్ర నర్సయ్య, ఈది దుర్గయ్య సోమవారం మండిపడ్డారు.

◆ **అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

సిద్దిపేటఅర్బన్: మండలంలోని పొన్నాల, కిష్టసాగర్ గ్రామాల్లో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పొన్నాల సర్పంచ్ రేణుక శ్రీనివాస్, కిష్టసాగర్ సర్పంచ్ రాజయ్య, వైస్ ఎంపీపీ ఎల్లం, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ వెంకటేశం, పీఆర్ ఏఈ సౌమ్య, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రానికి చెందిన దోరం కొమురవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతి నాయక్ వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు గుగులోతు అర్జున్‌నాయక్, నాయకులు లింగ్యానాయక్, భిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.